క్లుప్తంగా

10న ఆలయ పునఃప్రారంభం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

కంచరపాలెం: స్థానిక గొల్ల కంచరపాలెంలోని కోదండ సీతారామ ఆలయాన్ని ఈ నెల 10న పునః ప్రారంభిస్తున్నట్లు గ్రామాధ్యక్షుడు పల్లా సత్యనారాయణ తెలిపారు. దీంతో పాట నూతనంగా నిర్మించిన సంపత్ వేంకటేశ్వర స్వామి, ధనలక్ష్మి దేవి ఆలయాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. శ్రీరామా సేవా సమాజం ఆవరణలో మంగళవారం మహోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలను శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యులు సంపూర్ణ పర్యవేక్షణలో జరగనున్నాయని వెల్లడించారు.

శాస్త్రోక్తంగా లక్ష్మీ హోమం



హోమం చేస్తున్న లలితాపీఠం మేనేజర్ కృష్ణసేన్

సీతంపేట: ఫల్గుణ పౌర్ణమి సందర్భంగా లలితాపీఠంలో పంచదశి మూల మంత్ర సహిత సహస్ర నామ హవనం, లక్ష్మీ హోమం నిర్వహించారు. పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా హోమం జరిపించారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ హోమంలో పాల్గొన్నారు. ఈ నెల11 శనివారం సాయంత్రం 5 గంటలకు సంకట హర చతుర్ది సందర్భంగా లలితాపీఠంలో గణపతి పంచావరణ, గణపతి హోమం జరుగుతుందని కృష్ణసేన్ తెలిపారు. అలాగే 12వ తేదీ బహుళ పంచమి సందర్భంగా ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు వారాహి హోమం జరుగుతుందని తెలిపారు. పూజల్లో పాల్గొన దలచిన వారు పీఠం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

వ్యర్థాలు తొలగించండి



రోడ్డు పక్కనే కుప్పగా ఉంచేసిన వ్యర్థాలు

మద్రిపాలెం: మురుగు కాలువలో తీసిన వ్యర్థాలను కుప్పలుగా రోడ్డు పక్కనే వదిలేశారు. మద్రిపాలెం మెయిన్‌రోడ్డులో షాపులు, ఇళ్ల పక్కనే పోగులుగా వేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. ఇప్పటికే నగరంలో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. వ్యర్థాలు ఇలా పేరుకుపోవడం వల్ల దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇప్పటికైనా శానిటేషన్ సిబ్బంది స్పందించి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



పైడంనాయుడు

మురళీనగర్ : నేవల్ డాక్‌యార్డ్, ఎస్‌బీసీ విభాగాలకు చెందిన ఉద్యోగుల వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా రంభా పైడం నాయుడు ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఈమేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఎస్‌వీ రమణ, కార్యదర్శిగా వై.రాముునాయుడు, ఉపాధ్యక్షులుగా ఆర్.శంకరరావు, ఆర్.వెంకటరావు, కోశాధికారిగా ఎల్.దేముడుబాబు, సంయుక్త కార్యదర్శులుగా కె.శ్రీనివాసరావు, అల్లు కిరణ్ కుమార్, సీహెచ్ జనార్ధనరావు, నిర్వాహణ కార్యదర్శులుగా జి.వెంకటరమణ, రెడ్డి శ్రీనివాస్, ఆర్.లోవరాజు, సహాయ కార్యదర్శులుగా పి.రాముునాయుడు, బి.వరహాల బాబు, సబ్బవరపు సతీష్, ఎం.రామారావు ఎన్నికయ్యారు. మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్లు బి.నరసింహపాత్రుడు, అల్లుశంకరరావు, ముర్రు వాణి సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించారు.

దిష్టిబొమ్మల్లా...



ఊర్వశి కూడలిలో నిరుపయోగంగా ట్రాఫిక్ సిగ్నల్స్

- సిగ్నలింగ్ వ్యవస్థ ఉన్నా పనిచేయని వైనం
- ప్రమాదాలబారిన ప్రజలు
- స్పందించని అధికారులు

కంచరపాలెం: కంచరపాలెం పరిధి బీఆర్‌టీఎస్ రహదారిలో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోలేదు. కంచరపాలెం నేతాజీ ఫ్లైవోవర్ కూడలి, ఊర్వశి కూడలి, ఐటీఐ జంక్షన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ జంక్షన్, 104 ఏరియా కూడలి, మద్రిపాలేనికి వెళ్లే బీఆర్‌టీఎస్ రోడ్డులో దిష్టిబొమ్మల్లా ట్రాఫిక్ సిగ్నల్స్ దర్శనమిస్తున్నాయి. అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కూడల్లో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు స్పందించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్ల క్రితం ఎల్లో స్తంభాలతో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశారు. కాలం గడిచినా అవి తుప్పుపట్టి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉంటే రెండేళ్ల క్రితం నీలం రంగులో ట్రాఫిక్ సిగ్నల్ స్తంభాలు పాత వాటి పక్కనే ఏర్పాటు చేశారు. వీటిని కూడా వినియోగంలోకి తీసుకురాలేదు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు వినియోగించినా వాటిని ఉపయోగంలోకి తీసుకురాకపోవడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని పలువురు వాపోతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కూడలలో ట్రాఫిక్ విపరీతంగా ఉండడంతో రోడ్డు దాటాలంటేనే భయపడే పరిస్థితి ఉంది. సంబంధిత అధికారులు పర్యవేక్షించి అమర్చిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని పాదచారులు, వాహనదారులు కోరుతున్నారు.



ఇండస్ట్రియల్ ఎస్టేట్ రహదారిలో..

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

బీఆర్‌టీఎస్ రహదారులు పూర్తిస్థాయిలో పూర్తికాకపోవడంతో ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లు వినియోగంలోకి తీసుకురాలేకపోయాం. సిగ్నల్స్ ఏర్పాటు చేసినా బీఆర్‌టీఎస్ కూడళ్ల వద్ద నిర్వహణ ట్రాఫిక్ సిబ్బంది సరిపడకపోవడంతో ఇబ్బందిగా ఉంది. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం.

–మళ్ల అప్పారావు, సీఐ, ట్రాఫిక్ విభాగం, కంచరపాలెం

అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం లక్ష్యం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి. చిత్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, పార్టీ నేతలు

> వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని ఒక హోటల్‌లో శ్రీ వేమన సంక్షేమ సంఘం, గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. రెడ్డి సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. విశాఖ పరిపాలన రాజధాని కానున్న తరుణంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో సుధాకర్‌ను గెలిపించి సీఎంకు బహుమతిగా ఇవ్వాలన్నారు. శ్రీ వేమన సంక్షేమ సంఘం అధ్యక్షుడు వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి, కాయల వెంకటరెడ్డి, వీరరాఘవ రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి



డీఆర్‌ఎంను సత్కరిస్తున్న శ్రామిక్ యూనియన్ మహిళలు



మాట్లాడుతున్న ఈకార్వో అధ్యక్షురాలు పారిజాత సత్పతి

తాటిచెట్లపాలెం : ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని దొండపర్తిలోని డివిజనల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పటల్ సహకారంతో మహిళా సిబ్బందికి క్యాన్సర్, గుండెజబ్బులపై అవగాహన, ప్రాథమిక వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ (ఈకార్వో) ప్రెసిడెంట్ పారిజాత సత్పతి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటూ విధి నిర్వహణ కొనసాగించాలన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి మాట్లాడుతూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారికి అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. వారి సమస్యల పరిష్కారం కోసం వాల్తేర్ డివిజన్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రామిక్ యూనియన్ మహిళలకు డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ ఆర్‌వీఎస్ఎస్ రావు, డివిజనల్ కో ఆర్డినేటర్ పీవీజే రాజు, డిప్యూటీ డివిజనల్ కో ఆర్డినేటర్ పీఆర్‌ఎం రావు, పలువురు నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేసి వారందరికీ బహుమతులు అందజేశారు.

భారీ అన్న సంతర్పణ



భక్తులకు అన్నదానం చేస్తున్న ఈవో



భక్తులకు వడ్డన చేస్తున్న జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్

సీతమ్మధార : జీవీఎంసీ పరిధిలోని 24 వార్డు నక్కవానిపాలెంలోని శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఉదయం ఆరు గంటల నుంచి పంచామృభిషేకాలు, భక్తుల నామాగోత్రాలతో విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి షిర్డీసాయి భక్తురాలు లక్ష్మి నేతృత్వంలో అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ శేఖర్‌బాబు , అర్చకులు రామారావు శర్మ, మహేష్ పాల్గొన్నారు.

భక్తులకు మహాన్నదానం

సీతంపేట: ఫల్గుణ పౌర్ణమి సందర్భంగా జీవీఎంసీ 25వ వార్డు గురుద్వారా సమీపంలో ఉన్న దుర్గా దంతేశ్వరి మాతా ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అన్నప్రసాదం వడ్డన చేశారు. ముందుగా అమ్మవారికి పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కిలాడి సురేష్, బోర గోవింద్, సారిపిల్లి గంగరాజు, బోర ఈశ్వరరావు, మువ్వల రాజారావు, బోర శ్రీనివాసరావు, బోర వెంకటరమణ, సారిపిల్లి సంతోష్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో ఉపాధి అవకాశాలు



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కేకే రాజు

సీతమ్మధార : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రయూనివర్సిటీ జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతమైందని, అనేక మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సక్సెస్ మీట్‌పై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో భారత దేశంలోనే అగ్రశ్రేణి కంపెనీలతో రిలయన్స్, అదానీ, బిర్లా గ్రూప్‌లతో పాటు ప్రముఖ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహం చూపాయన్నారు. ఏపీకి బంగారు భవిష్యత్తు ఉందని ఈ సదస్సులో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామిక వేత్తలు కొనియాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, కార్పొరేటర్లు అనిల్ కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, కె.కామేశ్వరి, వి.ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు కె.వెంగళరావు, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, పైడి రమణ, షేక్ జుబేర్, డి.శ్రీనివాస్, అనుబంధ సంఘాల జోనల్ ఇన్‌చార్జ్ మహ్మద్ ఫరూఖీ, ఎం.సునీల్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కేపీ బాబా, డైరెక్టర్లు రాయుడు శ్రీను, ఎస్.రవికుమార్, కిరణ్‌రాజు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'వేదిక'పై వేడుక



ప్రదర్శన ఇస్తున్న కళాకారులు



బీచ్‌రోడ్డు : నగరవాసుల్లో ఉన్న ప్రతిభను చాటుకునేందుకు జీవీఎంసీ ఆధ్వర్యంలో 'వేదిక' ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆర్కే బీచ్ వేదికగా తమ టాలెంట్‌ను ప్రదర్శించే అవకాశం కల్పించింది. జీ–20 సదస్సు నేపథ్యంలో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని జీవీఎంసీ చేపట్టింది. మూడు రోజులుగా జరిగిన వైజాగ్ టాలెంట్ హంట్‌కు విశేష స్పందన లభించింది. 400లకుపైగా ప్రదర్శనలు జరిగాయి. ముగింపు రోజైన మంగళవారం దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఫ్లూట్, గిటార్ వంటి వాయిద్యాలు, పాటలు పాడుతూ ప్రతిభ చాటుకున్నారు. ఇకపై ప్రతీ శని,ఆదివారాల్లో వేదిక జీ–20 సదస్సు జరిగే వరకు ప్రతీ శని, ఆదివారాల్లో ఈ కార్యక్రమం ఆర్కేబీచ్ వద్ద నిర్వహించనున్నట్టు జీవీఎంసీ అదనపు కమిషనర్ సన్యాసినాయుడు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు తమ పేర్లను నమోదు చేసుకొని ప్రదర్శన ఇవ్వవచ్చన్నారు.

మాస్టర్ ఈకే ఎందరికో స్ఫూర్తి



కుట్టుమిషన్లు అందజేస్తున్న పీఠం ప్రతినిధులు

తాటిచెట్లపాలెం: విశ్వప్రేమజీవనం, దివ్యజ్ఞాన ప్రబోధాలతో ఎందరికో ఆదర్శప్రాయంగా, మరెందరికో ఆరాధ్యనీయులుగా మాస్టర్ ఈకే నిలిచారని, జగద్గురు పీఠం డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్ చింతలపాటి సత్యదేవ్ తెలిపారు. తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఈకే సంస్కృతి సదన్‌లో మంగళవారం మాస్టర్ ఈకే 39వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యదేవ్ మాట్లాడుతూ మానవాళిని తమ దివ్యస్పర్శ, సాన్నిధానాలనందించి తరింపచేయడమే అవతారమూర్తుల లక్ష్యమని తెలిపారు. మాస్టర్ ఈకే తన జీవన విధానంతో ఎందరినో సన్మార్గం వైపు, సామాన్య జనులకు చేరువయ్యారన్నారు. ఆయన గ్రంథాలు నేటికీ అనేక సాధకులకు మార్గదర్శకంగా ఉన్నాయన్నారు. మాస్టర్ ఈకే పేరిట, జనశిక్షణ సంస్థాన్ సహకారంతో ఇప్పటికే నగరంలో వందలాదిమందికి పలు వృత్తి విద్యకోర్సులలో శిక్షణనిచ్చామని, రానున్న రోజులలో గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో కూడా శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ మహిళా కేంద్రంలో వృత్తి విద్యలలో శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు, కొందరికి కుట్టుమిషన్లు అందజేసినట్లు సత్యదేవ్ తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి బీఆర్‌కే రాజు, జగద్గురు పీఠం డైరెక్టర్ ఉషా సుజన్, జనకులం ఫౌండేషన్ నిర్వాహకులు సీహెచ్ శ్రీనివాస రాజు, దాట్ల రాధ తదితరులు పాల్గొన్నారు.

కిరండూల్ లైన్‌లో పలు రైళ్ల గమ్యం కుదింపు

తాటిచెట్లపాలెం : భద్రతా కారణాల వలన కిరండూల్‌లో లైన్‌లో నడిచే పలు రైళ్లు ఆయా తేదీలలో గమ్యం కుదిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. కిరండూల్‌లో బుధవారం బయల్దేరవలసిన కిరండూల్–విశాఖపట్నం (18513) నైట్ ఎక్స్‌ప్రెస్ కిరండూల్ నుంచి కాకుండా దంతేవాడ నుండి బయల్దేరి విశాఖ చేరుకుంటుంది. విశాఖ బుధవారం బయల్దేరే విశాఖ– కిరండూల్ (08551) దంతేవాడ వరకు మాత్రమే నడుస్తుంది. కిరండూల్‌లో బుధ,గురు వారాల్లో బయల్దేరవలసిన కిరండూల్ – విశాఖ రైలు ఆయా తేదీలలో కిరండూల్ నుంచి కాకుండా దంతేవాడ నుంచి బయల్దేరి విశాఖ చేరుకుంటాయి.

సీతంరాజు గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రీజినల్ కో- ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



కరపత్రాలను అందజేస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు , కార్పొరేటర్ కామేశ్వరి



శాంతిపురంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గోవింద్

సీతమ్మధార : మార్చి 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపర్చిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకోవాలని టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో- ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర సమన్వయకర్త కేకేరాజు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సీతమ్మధారలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాలులో క్షత్రియుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో సమష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాద్, ఎమ్మెల్యే కన్నబాబురాజు, ఎమ్మెల్సీలు పెనుమత్స సురేష్‌బాబు, రఘురాజు, ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ జీఎస్ఎన్ రాజు, కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు, యూడీఎస్ వర్మ, శ్రీకాంత్ రాజు, సౌత్ ఇండియా క్షత్రియ ఫెడరేషన్ అధ్యక్షుడు సీహెచ్. వెంకటపతి రాజు, విజయనగరం క్షత్రియ సంక్షేమ సమితి సెక్రటరీ పి.సీతారామరాజు, విశాఖ క్షత్రియ సంక్షేమ సమితి చైర్మన్ ఎంఎస్ఎన్ రాజు, బుల్లిబాబు, ఎం.ఆర్.కె. రాజు, హరివర్మ, నడింపల్లి శ్రీనివాస్ రాజుతో పాటు క్షత్రియ పెద్దలు హాజర య్యారు. అనంతరం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాద్, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబులను సత్కరించారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

కంచరపాలెం: నగరంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. 47వ వార్డు కంచరపాలెం పరిధిలో రాంజీ ఎస్టేట్, కప్పరాడ ప్రాంతాల్లో మంగళవారం వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పాల్గొని సీతంరాజు సుధాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కార్యక్రమంలో వసంత అప్పారావు, సురేష్, చందు, అనిల్, రమేష్, నాగేశ్వరరావు, కృష్ణ, గురువోజీ, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

46వ వార్డులో..

జీవీఎంసీ 46వ వార్డు కంచరపాలెం, తాటిచెట్లపాలెం కొండవాలు ప్రాంతాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా మంగళవారం డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఆయా ప్రాంతాల్లో పట్టభద్రులకు కరపత్రాలు అందించారు.

మధురానగర్‌లో ..

సీతంపేట: వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఆదేశాల మేరకు 25వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్ 132 సచివాలయం పరిధి మధురానగర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వైఎస్సార్ సీపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భోగవిల్లి గోవింద్, కోటేశ్వరరావు, వీరమ్మ, సారిపిల్లి సంతోష్, పోతిబంతి హరికృష్ణ, ఉప్పాడ సన్నీ, గోవిందమ్మ, పద్మ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాసుదేవనగర్‌లో ..

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డు పరిధి తాటిచెట్లపాలెం, వాసుదేవనగర్ ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోకు, వార్డు అధ్యక్షుడు పైడి రమణతో కలసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరచిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని ఓటర్లకు ఈ సందర్భంగా హనోకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హరి పట్నాయక్, ఎ.నానిబాబు, సన్యాసప్పలనాయుడు, నేపాల్ శ్రీను, దుర్గేష్, పలిశెట్టి గణపతి, మాతా ఈశ్వర్, యాకూబ్, ఆదిలక్ష్మి, తవుడమ్మ, సువర్ణ, కాలనీ అధ్యక్షుడు సత్తిబాబు, స్థానిక గృహసారథులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

50వ వార్డులో...

మద్రిపాలెం: ఉత్తర నియోజకవర్గం 50వ వార్డులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం జోరుగా సాగుతోంది. వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ మాధవదార పరిసర ప్రాంతాల్లో మంగళవారం గ్రాడ్యుయేట్లను కలిసి వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న వావిలపల్లి ప్రసాద్

'ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా విద్యార్థులు'

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ఏయూ జియో ఇంజినీరింగ్ విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నైపుణ్యాలతో విద్యార్థులు విశ్వవిద్యాలయం గర్వించే స్థాయికి ఎదగాలన్నారు. విభిన్న రంగాలకు జియో ఇంజినీరింగ్ నిపుణుల అవసరం ఉందన్నారు. విభాగంలో పైథాన్ ప్రోగ్రామింగ్‌పై శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వీసీ డిజిటల్ ఫొటోగ్రామెట్రీ ప్రయోగశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య వజీర్ మహ్మద్, విశ్రాంత ఆచార్యులు కె.నాగేశ్వరరావు, డాక్టర్ విక్టర్ బాబు, డాక్టర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.